క్లుప్తంగా

జగనన్నతోనే రైతు రాజ్యం



వేపరాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం రూరల్: సీఎం వైఎస్ జగన్‌తోనే రైతు రాజ్యం సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వేపరాల, డి.కొండాపురం గ్రామాల్లో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి , జెడ్పీటీసీ మల్లికార్జున, బోర్వెల్ నాగిరెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మెట్టు మాట్లాడుతూ చంద్ర బాబు పాలనలో వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ బిల్లు తగ్గించాలని ధర్నా చేసిన రైతులను తుపాకులతో కాల్పించారన్నారు. వైఎస్సార్ హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, వ్యవసాయాన్ని పండగ చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నసీమాబేగం, సుధాకర్, మదీనా , శివప్ప, సురేష్ , బాబులు, దిలావర్ బాషా, బోర్‌వెల్ నాగిరెడ్డి, పాటిల్ వెంకటరెడ్డి, వేపరాల రహిమాన్, ఉప్పర నాగేంద్ర, రామాంజి, రామన్న, వెంకటస్వామి, కేఆర్ వెంకటేశులు, గిరి, శంకర్ , మారెన్న, బొజ్జప్ప, గంగన్న, నాగరాజు, కొండాపురం రామన్న, ఆంజనేయులు, రాయంపల్లి రామాంజనేయులు, నాగిరెడ్డిపల్లి ముక్కన్న, జుంజురాంపల్లి రుద్రముని, నగేష్, మల కాపురంగోపాల్, అవులదట్ల ప్రహ్లాద, మెచ్చిరి చంద్ర, మల్లాపురం వెంకటరెడ్డి, ఉడేగోళం గోవిందప్ప, కదరంపల్లి బొజ్జప్ప, నాయకుల పవన్, ముల్లా జిలాన్ పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం



ఎంపీడీఓ విజయమ్మను సన్మానిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: ఎంపీడీఓ విజయమ్మను కార్యాలయ ఉద్యోగులు మంగళవారం సన్మానించారు.అనంతరం ఉద్యోగులు మాట్లాడుతూ ఎంపీడీఓ విజయమ్మ సేవలు చిరస్మరణీయమన్నారు. అనంతరం ఆమెకు కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది జ్ఞాపికలు అందించారు.

పీహెచ్ఎన్ శ్రీలతకు సన్మానం : స్థానిక ప్రాథమి ఆరోగ్య కేంద్రంలో పీహెచ్ఎన్‌గా పని చేస్తున్న శ్రీలత మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పీహెచ్ఎన్ శ్రీలతను సన్మానించారు.

వైభవంగా కువ్వాడమ్మ జాతర



గావు మహోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం : మండలంలోని పిల్లలపల్లిలో కువ్వాడమ్మ జాతర మంగళవారం కనులపండువగా సాగింది. అమ్మవారి జాతర రెండో రోజు పోతురాజుల గావు మహోత్సవం నిర్వహించారు. కువ్వాడమ్మ అమ్మ వారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ వీధుల్లో డప్పు వాయిధ్యాలు మేళతాళాలతో ఊరేగించారు. పోతురాజుల నృత్యాలు విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఎస్ఐ పరుశురాముడు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

పకడ్బందీగా పింఛన్ల పంపిణీ చేయండి

రాయదుర్గం రూరల్: మండలంలోని 14 సచివాలయాల పరిధిలోని 19 గ్రామపంచాయతీల్లో పింఛన్లను పకడ్బందీగా పంపిణీ చేయాలని ఎంపీడీఓ అల్లాబకాష్ ఆదేశించారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మండలంలో నడవలేని వారు, మంచానికి పరిమితమైన వారు 1,295 మందికి రూ.38,15,500 పింఛన్ అందించనున్నట్లు తెలిపారు.

గెలిపించండి.. తాగు,సాగునీరు ఇస్తాం

- ఎన్నికల రోడ్ షోలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తలారి రంగయ్య, శంకరనారాయణ



ముద్దినాయనపల్లిలో రోడ్‌షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, నాయకులు

కళ్యాణదుర్గం: త్వరలో జరిగే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గంలో రైతులు, ప్రజలకు అవసరమైన సాగు,తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య తెలిపారు. మంగళవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా బోరంపల్లి, వెంకటంపల్లి, ముద్దినాయనపల్లి, మౌక్తికాపురం, కాపర్లపల్లి, పీటీఆర్ పల్లి తండా, పీటీఆర్ పల్లి, కోడిపల్లి, వర్లి, భట్టువానిపల్లి, దురదకుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. బోరంపల్లిలో జరిగిన ప్రచారంలో ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, పార్టీ నేతలు బోయ తిప్పేస్వామి, ఉమామహేశ్వర నాయుడులు హాజరై మాట్లాడారు. టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు బీటీపీ పనులు చేయకుండా రైతుల నోట్లో మట్టి కొట్టారన్నా రు. జగనన్న ప్రభుత్వం బీటీపీ కాలువ పనులకు నిధులు కేటాయించినా కేవలం 10 శాతం మాత్రమే పూర్తి చేసి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై నిందలు వేయడం సరి కాదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే బీటీపీ కాలువలు తవ్వి నియోజకవర్గంలోని 114 చెరువులకు నీరిస్తామన్నారు.

నియోజకవర్గంలో రోడ్లన్నీ బాగు చేస్తాం..

నియోజకవర్గంలో రోడ్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని రంగయ్య అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం శంకరనారాయణ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా, పార్టీ నేత ఉమా మాట్లాడారు. నియోజకవర్గ కష్టసుఖాలు తెలియని వ్యక్తి, ఆర్నేళ్ల క్రితం 114 చెరువులకు నీరు ఇస్తానని పనులు టెండరు దక్కించుకున్న వ్యక్తి ఇప్పుడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చాడన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీడిపల్లికి కృష్ణా జలాలు తీసుకువచ్చారన్నారు. అయితే చంద్రబాబు హయాంలో ఇక్కడి నుంచి కళ్యాణదుర్గానికి కాకుండా కుప్పం నియోజకవర్గానికి నీరు తీసుకెళ్లారన్నారు. టీడీపీ హయాంలో తవ్విన బీటీపీ కాలువ భూ నిర్వాసితులకు కూడా సీఎం వైఎస్ జగనన్న 840 ఎకరాలకు పరిహారం ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజలకు మాయ మాటలు చెప్తూ ఓట్లడిగేందుకు టీడీపీ నాయకులు ప్రజల ముందుకు వస్తున్నారని, వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మ, జడ్పీటీసీ బొమ్మ న్న, ఎంపీపీ మార్తమ్మ, మండల కన్వీనర్ సర్వోత్తమ, ఆయా గ్రామాల సర్పంచులు శోభారాణి, చంద్రానాయక్, సోమశేఖర్, నగేష్ నాయక్, ఎంపీటీసీలు తిప్పమ్మ, వెంకట్రామ్‌నాయక్, రవి, ధనుంజయ, నాయకులు కృష్ణారెడ్డి, బలరాం, నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, శివలింగారెడ్డి, భట్టు వానిపల్లి అంజి, బ్రహ్మయ్య, వన్నూరుస్వామి, నరేంద్రరెడ్డి, దొణస్వామి, ఈశ్వరయ్య, అక్కులప్ప, సూర్యనారాయణ,నారాయణప్ప, చిత్తప్ప పాల్గొన్నారు.

బీటీపీకి సాగునీరు తీసుకొస్తాం

- ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



గోనబావి రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



కణేకల్లులో ప్రచారం నిర్వహిస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి



వార్డులో ప్రచారం చేస్తున్న మెట్టు యశోదమ్మ

గుమ్మఘట్ట: వచ్చే రెండేళ్లలోపు బీటీ ప్రాజెక్టుకు సాగునీరు తీసుకొచ్చి తీరుతామని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కలుగోడు,జె.వెంకటంపల్లి,గోనబావి, రంగ సముద్రం గ్రామాల్లో ప్రచారం చేశారు. అనంతరం మెట్టు మాట్లాడుతూ బీటీపీకి సాగునీరు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.130 కోట్లు మంజూరు చేసి, రూ.85 కోట్లు భూముల కోల్పోయిన రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు రాయదుర్గం నియోజకవర్గానికి మూడుసార్లు వచ్చి బీటీపీకి సాగునీరు తీసుకొస్తామని ప్రగల్భాలు పలికి రైతులను మోసం చేశాడన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, గోనబావి ప్రతాప్‌రెడ్డి, ఆర్టీ కాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, తాళ్లకెర వీరభద్రారెడ్డి, బీటీపీ గోవింద, జెడ్పీ మాజీ సభ్యుడు వన్నప్ప, మాజీ కన్వీనర్ అశ్వర్థరెడ్డి, లక్ష్మీరెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి, కృష్ణమీనన్, టీ.శివకుమార్, బేలోడు రామాంజనేయులు, కేఎం రాజు, శీన, గోపాల్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కణేకల్లులో మెట్టు విశ్వనాథరెడ్డి ప్రచారం

కణేకల్లు: కణేకల్లులోని రామనగర్, కొట్టాల, ఇందిరమ్మ కాలనీ, మత్స్యకార్మికుల కాలనీలో పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, డాక్టర్ సోమన్న, రాజేష్‌తో కలిసి మెట్టు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, ఆలూరు చిక్కణ్ణ, పైనేటి తిమ్మప్పచౌదరి, ఉషారాణి, హనుమంతరావు, ఆర్కే బద్రీ, మారెంపల్లి మారెన్న, వై.చంద్రమోహన్‌రెడ్డి, యర్రగుంట కేశవరెడ్డి, రమణారెడ్డి, యంద్రకాయల వన్నూరప్ప, కెంగుట రామిరెడ్డి, బసవరాజు, హళ్లినాగరాజు, కొత్తపల్లి రామ్మోహన్‌రెడ్డి, ఫణీంద్రగౌడ్, భాస్కర్‌రెడ్డి, ఎస్.ప్రకాష్‌చౌదరి, రామాంజనేయులు, గలిబే అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 9, 17 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పా, వార్డు కౌన్సిలర్ తాళ సాబిరాబీ, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, మహిళా విభాగం కన్వీనర్ వైజాగ్ రిబ్కా, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి మెట్టు యశోదమ్మ మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మెట్టు గోవిందరెడ్డిని, ఎంపీగా శంకర నారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 17వ వార్డు ఇన్‌చార్జ్ బషీర్ అహ్మద్ పాల్గొన్నారు.

నేడు మెట్టు ఎన్నికల ప్రచారం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 11వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి బుధవారం 6.30 గంటలకు రాధా హోటల్ సమీపం నుంచి ప్రచారం ప్రారంభిస్తారని పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు కౌన్సిలర్ గౌని లావణ్య తెలిపారు.

బొమ్మనహాళ్: బొల్లనగుడ్డం, కల్లుహోళ, తారకాపురం, కల్లుదేవనహళ్లిలో బుధవారం సాయంత్రం 4 గంటలకు మెట్టు ప్రచారం చేయనున్నట్లు మండల కన్వీనర్ రామాంజనేయులు తెలిపారు.

టీడీపీ, కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



గోళ్లలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తలారి రంగయ్య, శంకరనారాయణ



శీబావి సమీపంలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం



ముద్దినాయనపల్లిలో పార్టీలోకి చేరిన వారితో తలారి రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ, ఉమా

కళ్యాణదుర్గం: మండలంలోని గోళ్ల గ్రామంలో టీడీపీ నుంచి పాపన్న యాదవ్, కాంగ్రెస్ నుంచి గొల్ల విరుపాక్షి, దాసరి రామకృష్ణ, గొల్ల ఈశ్వర్‌రెడ్డి, గొల్ల వినోద్, ఎర్రిస్వామి, గొల్ల సంజమ్మ, దాసరి పాపన్న యాదవ్, దాసరి రమేష్ యాదవ్, శివమ్మ, దాసరి రాధమ్మ, దాసరి వరలక్ష్మి, దాసరి రాధాస్వామితో కలిసి 13 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, ఎమ్మెల్యే బోయ మంగమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, పార్టీ నేత ఉమా మహేశ్వర నాయుడు పార్టీ కండువాలు వేసి,ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గోళ్ల సూరి, జయరామిరెడ్డి, అబ్దుల్ రెహ్మాన్, హోటల్ తిప్పేస్వామి, శ్రీరాములు, సర్వోత్తమ, మోహన్‌రెడ్డి, అంజి, నాగభూషణ, గోవిందప్ప పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక.. : పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాలా నగేష్, నరసింహా, గోవర్దన్, జయకష్ణ, శివ, వెంకటేశులు, డిష్ వెంకటేశులు, లలిత్‌కుమార్, సతీష్, మహేష్, పది కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో కురుబ సంఘం అధ్యక్షుడు దొణస్వామి పాల్గొన్నారు. ముద్దినాయనపల్లిలో కాంగ్రెస్ పార్టీ నుంచి సుమారు 25 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామానికి చెందిన బి.మలరాయుడు, బీపీ రామాంజనేయులు, చిన్న బుంజప్ప, పెద్ద బుంజప్ప, పూజారి అక్కులప్ప, వెంకటేశులు, మనోహరప్ప, జాలప్ప గారి రామాంజి, రామలింగ, గొల్ల అక్కులప్ప, గొల్ల రామాంజనేయులు, అమర్‌నాథ్, పెద్ద ఓబుళప్ప, చిన్న ఓబుళప్ప, సుగాలి శ్రీనివాస్‌నాయక్, సుమంత్ నాయక్, కొడిమి లింగప్ప పాల్గొన్నారు.

25 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

బ్రహ్మసముద్రం: మండలంలోని కన్నేపల్లికి చెందిన 25 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ నేతలు ఉమామహేశ్వర్ నాయుడు, బోయ తిప్పేస్వామి సమక్షంలో పార్టీలో చేరారు. గొల్ల గుండప్ప,సన్నపయ్య, నాల్గో వార్డు మెంబర్ జాలెప్ప, గొల్లరమేష్, కేతప్ప, నరసింహ, నాగరాజు, కర్రెన్న,ఉల్లారప్ప గారి నరసింహ, కెంజిగప్ప, శివలింగప్ప, నరసప్ప, చిన్న లింగప్ప, బుడ్డప్ప, శిరిబూషప్ప, నరసింహప్ప టీడీపీ, కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు.

టీడీపీ నుంచి 15 కుటుంబాలు చేరిక

కంబదూరు: మండలంలోని పాళ్లూరుకు చెందిన టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సోదరుడు తలారి కృష్ణ సమక్షంలో 15 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. టీడీపీకి చెందిన సూర్యా నాయక్, లక్ష్మనాయక్, వెంకటేష్ నాయక్, రమేష్ నాయక్, వెంకట్ నాయక్, బాలా నాయక్, లోకేష్ నాయక్, హేమ్లా నాయక్, లాలు నాయక్, హనుమాన్ నాయక్, నాగభూషణం, వెంకటేష్ నాయక్,భద్రి నాథ్, మరి కొందరు పార్టీలో చేరారు.



బ్రహ్మసముద్రంలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న రంగయ్య



పాళ్లూరులో వైఎస్సార్ సీపీలో చేరుతున్న దృశ్యం

దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గం రూరల్: మండలంలోని 10వ తరగతిలో 500 లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఆర్టీటీ సెట్‌కు దరఖాస్తు చేసుకోవాలని 74 ఉడేగోళం ఏటీఎల్ పుల్లారెడ్డి మంగళవారం తెలిపారు. ఈనెల 4లోపు ఆర్డీటీ కార్యాలయంలో దరఖాస్తు లు అందజేయాలన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

కళ్యాణదుర్గం రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ శ్రీనివాసులు, సీడీపీఓ లక్ష్మీప్రసన్న తెలిపారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో (స్వీప్) కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కుపై అంగన్‌వాడీ సిబ్బందికి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మున్సిపాల్ కమిషనర్ వెంకటేశులు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయండి

కణేకల్లు: ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రూరల్ సీఐ జే.ప్రసాద్‌బాబు, కణేకల్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.మంగళవారం మండలంలోని పులచెర్ల, గోపులాపురం, కళేకుర్తి, మాల్యం గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

ఇంటింటా వైఎస్సార్‌సీపీ నాయకుల విస్తృత ప్రచారం

కంబదూరు: మండలంలోని పాళ్లూరు, కొత్త మిద్దెల గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య సోదరుడు తలారి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జాన పద , సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబు రెడ్డి, సీనియర్ నాయకులు తిమ్మరాయుడు, వైస్ ఎంపీపీలు భీమేష్, తిమ్మారెడ్డి, సర్పంచు లక్ష్మీదేవమ్మ, నాయకులు డాక్టర్ బొమ్మయ్య, కిష్టప్ప, అమర్, కాసిరెడ్డి, గోవిందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వార్డుల్లో ప్రచారం

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీలోని 6వ, 23, 15 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ప్రచారం చేశారు. ప్రచారంలో పట్టణ జేసీఎస్ కన్వీనర్, కౌన్సిలర్ అర్చన ఒంటిమిద్ది ఎర్రిస్వామి, సచివాలయ కన్వీనర్ మంజు, కిరిటీ, తలారి శ్రీకాంత్, తలారి మంజు, తిప్పేస్వామి,నల్లప్ప, చరణ్, నాయకులు పాల్గొన్నారు.

కన్నేపల్లిలో ప్రచారం

బ్రహ్మసముద్రం: మండంలోని కన్నేపల్లిలో ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, సీనియర్ నాయకులు రేవన్న తదితరులు మంగళవారం ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు బాదపల్లప్ప, మల్లి , మాలింగప్ప, మద్దిలేటి రాజు , గోవింద, ఏసేప్ , చినన తదితరులు పాల్గొన్నారు.

ముదిగల్లులో ఎన్నికల ప్రచారం

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని ముదిగల్లులో 4,5 వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య సతీమణి ఉషా మంగళవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, కౌన్సిలర్ హేమావతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ బిక్కి నాగలక్ష్మి, భీమలింగ, నరేంద్రరెడ్డి, గోవిందరెడ్డి, పురుషోత్తం, ఎర్రిస్వామి, దివ్య, కిశోర్, నాయకులు పాల్గొన్నారు.

శెట్టూరులో ఎన్నికల ప్రచారం

శెట్టూరు: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, రంగయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మజ్జి రమేష్, రామకృష్ణ, తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, హరినాథ రెడ్డి, మహాబలి, వీరాంజినేయులు, రామాంజనేయులు, వీరభద్రప్ప, రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర, సుధాకర్, టైలర్ వన్నూరుస్వామి, రంగనాథ శెట్టి, రఘు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నేడు తలారి రంగయ్య పర్యటన

శెట్టూరు: మండలంలో బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు వైఎస్సార్‌సీపీ నేతలు మంజునాథ, శివన్న యాదవ్, సోమనాథ రెడ్డి తెలిపారు. గొల్లపల్లి, బసంపల్లి, లింగదీర్లపల్లి, చింతర్లపల్లి, కరిడిపల్లి, ముచ్చర్లపల్లి, చౌళూరు, కనుకూరు, మల్లేటిపురం, వాల్మీకినగర్, అనుంపల్లి, బాపూజీ నగర్, శెట్టూరు, యాదవపురం గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించనున్నట్లు తెలిపారు.

రాయదుర్గంలో టీడీపీకి బిగ్‌షాక్



రాయదుర్గంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

రాయదుర్గం: రాయదుర్గంలో టీడీపీకి బిగ్‌షాక్ తగిలింది. పట్టణంలోని టీడీపీ కంచుకోటగా చెప్పుకునే 24వ వార్డులోనూ టీడీపీకి దెబ్బపడింది. వార్డుకు చెందిన ప్రశాంత్‌యాదవ్, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసుల ఆధ్వర్యంలో 42 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలోకి చేరిన వారిలో అంజియాదవ్, సుభోష్, నాయకుల తిప్పేస్వామి, సాదిక్, హరి, అజీమ్, వై జైరామ్, రవి, మోపూరి రవీంద్రనాథ్, వెంకటేశులు, సువర్ణమ్మ, వన్నక్క, యశోదమ్మ, నాగలక్ష్మి, లక్ష్మమ్మ, అంజినమ్మ వారి అనుచరులు 100 మందితో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, నాయకుడు పొరాళ్ల శివా, కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, శ్రీలక్ష్మి, డిష్ గోవిందు, బండి అజయ్, పకృద్దీన్, షబ్బీర్, కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జ్ నాయకుల వంశీకృష్ణ, మహేష్‌యాదవ్‌తో కలిసి 'మెట్టు' మాట్లాడారు. కార్యక్రమంలో బషీర్, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్టలో టీడీపీకి గండి

గుమ్మఘట్ట: మండల కేంద్రంలో టీడీపీకి గండిపడింది. మాజీ ఎమ్మెల్యే కుమారుడు కృష్ణమీనన్, మాజీ సర్పంచ్ చిత్రశేఖరప్ప ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో తీర్థం పుచ్చుకున్నారు. వీ.మహేంద్ర, కోల్‌కార్‌చంద్ర, గంగాధర్, జూమాను తిప్పేస్వామి, కేపీ వన్నూరప్ప, పి.మంజునాథ, పూజారి సురేశ్,పూజారి నాగరాజు, పోతలింగ, అట్టెప్పగారి తిప్పేస్వామి, సదానంద, ఎస్‌కే మురళీ, తిప్పేరుద్ర, రామచంద్రప్ప, కిష్టప్ప,శిరివాళం నాగరాజు, రామాంజనేయులు, జేకే తిప్పేస్వామి, మల్లికార్జున తదితర 21 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. గోనబావి గ్రామానికి చెందిన సత్తి, నరేష్, రమేష్, రామాంజి, పైయిండ్లు తిమ్మప్ప, శంకర్, ఈశ్వర్, నీరుగంటి అనుమేష్, తిప్పేస్వామి, పాతయ్యగారి కిష్టప్ప, చంద్రన్న, చిన్న, మూర్తి తదితరులు మెట్టు గోవిందరెడ్డి, పార్టీ పరిశీలకుడు ఎంఆర్సీ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, గౌని ఉపేంద్రరెడ్డి, గోనబావి ప్రతాప్‌రెడ్డి,ఎంపీటీసీ గోవింద,సర్పంచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





మెట్టుగోవిందరెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న గోనబావి టీడీపీ కార్యకర్తలు, నాయకులు

చంద్రబాబూ నోరు అదుపులో పెట్టుకో..

- పార్టీ పరిశీలకుడు ఎమ్మార్సీ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మార్సీ రెడ్డి.చిత్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: దేశంలోనే అత్యంత ప్రజాధరణ ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై టీడీపీ అధినేత చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, అతన్ని వెంటనే రాష్ట్ర ఎన్నికల సంఘం అనర్హుడిగా ప్రకటించాలని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు ఎమ్మార్సీ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని మెట్టు నివాసంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, రాష్ట్ర పార్టీ ముఖ్య నాయకులు ప్రసాద్‌రెడ్డి, నల్లప్పరెడ్డి, పద్మనాభరెడ్డి, కోకూర్తి జయరామిరెడ్డితో కలిసి ఎమ్మార్సీ రెడ్డి, మెట్టు గోవిందరెడ్డి మాట్లాడారు. 14 ఏళ్ల సీఎం కుర్చీలో ఉన్న నీవు.. సాక్షాత్తూ ముఖ్యమంత్రినే హత్య చేస్తే ఏమౌ తుందంటూ మాట్లాడిన తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు. చంద్రబాబుకు ఓటమి భయం పటుకుందని, ఆ ఫ్రస్ట్రేషన్‌లో ఏదిపడితే అది మాట్లాడే స్థితికి దిగజారాడన్నారు.

నీతికి, అవినీతికి మధ్య పోటీ..

రాయదుర్గంలో నీతికి, అవినీతికి మధ్య పోటీ జరుగుతోందని ఎమ్మార్సీ రెడ్డి అన్నారు. ప్రజలంతా ఆలోచించి మంచి నాయకత్వానికే పట్టం కట్టాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సౌమ్యుడు అన్నారు. రాజకీయ జీవితమంతా ఎక్కడా అవినీతి, అక్రమాలకు పాల్పడని నిఖార్సయిన వ్యక్తి అన్నారు. మెట్టు గోవిందరెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తేనే రాయదుర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే సోలార్ పరిశ్రమలు, గార్మెంట్స్ రంగానికి విద్యుత్ రాయితీ, బీటీ ప్రాజెక్టుకు కృష్ణా జలాలు, వ్యవసాయంలో మార్పులు చేపట్టే అంశంపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తోనూ పలు దఫాలుగా చర్చించారన్నారు. సీఎం దృష్టికి కూడా అనేకమార్లు తీసుకెళ్లారన్నారు. ఈసారి ఎమ్మెల్యేగా గెలిచి ఈ పనులన్నీ రాయదుర్గం ప్రజలకు చేసి పెట్టాలనే తపన గోవిందరెడ్డిలో ఉందన్నారు. సర్వేలన్నీ మెట్టుకే సానుకూలంగా ఉన్నాయన్నారు. ఆయన విజయానికి ప్రజలంతా కంకణబద్ధులై నిలిచారన్నారు. టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఎన్నో పదవులు అనుభవించినా చేసిందేమీలేదన్నారు. చంద్రబాబు గ్యాంగ్‌ను నమ్మితే రాష్ట్రం అధోగతి తప్పదన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీలు, 2019 సీఎం జగన్ ఇచ్చి అమలు చేసిన తీరుపై ఆలోచించుకోవాలన్నారు. చంద్రబాబు తనయుడు నారా లోకేష్, వియ్యంకుడు బాలకృష్ణను మంగళగిరి, హిందూపురానికే పరిమితం చేసిన ఘటన జగన్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో కుప్పం సహా 175 కు 175 నియోజకవర్గాలు, 25 కు 25 పార్లమెంట్ స్థానాల్లోనూ వైఎస్సార్‌సీపీ జెండా ఎగరబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మారెమ్మ జాతర



రాయదుర్గం రూరల్: మండలంలోని కాశీపురంలో మారెమ్మ జాతరను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, కుంకుమార్చన, ఆకు పూజ నిర్వహించారు. అనంతరం గ్రామపెద్దల ఆధ్వర్యంలో అమ్మవారిని తేరు వరకు ఊరేగించి, తిరిగి గర్భ గుడికి చేర్చారు.